ప్రజాశక్తి

మంగళవారం 6 జూన్ 2023 8 పేజీలు

గుంటూరు పల్నాడు

మాటలకందని విషాదం

- డ్రైవర్ నిర్లక్ష్యమే మృత్యువును తెచ్చిందా?
- ట్రాక్టరు బోల్తా ఘటనలో ఏడుగురు మహిళల దుర్మరణం
- 25 మందికి గాయాలు
- రోదనలు, ఆర్తనాదాలతో జిజిహెచ్, కొండేపాడులో విషాదఛాయలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి/ప్రత్తిపాడు

వట్టిచెరకూరు వద్ద సోమవారం మధ్యాహ్నం ట్రాక్టరు బోల్లాపడిన ఘటనలో ఏడుగురు మృతి చెందగా 25 మంది గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రత్తిపాడు మండలం కొండేపాడుకు చెందిన వారు దాదాపు 40 మంది పొన్నూరు మండలం జూపూడిలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్తుండగా ఈఘటన జరిగింది. ఘటనలో తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులు, వారి కుటుంబ సభ్యుల రోదనలతో ఆస్పత్రి అత్యవసర వార్డులో విషాదం అలుముకుంది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో వీరంతా ఆస్పత్రి రాగా అప్పటికే వైద్యులు, సిబ్బంది అంతా భోజనానికి వెళ్లారు. క్షతగాత్రులు అత్యవసర వార్డులో చికిత్సకు కొంత జాప్యమైంది. మార్గ మధ్యలో మృతి చెందిన వారి సమీప బంధువులు కూడా ఆస్పత్రికి చేరుకున్నారు. ఆస్పత్రి ఆర్ఎంఒ సతీష్ అత్యవసర విభాగాన్ని సందర్శించి వైద్యులను, సిబ్బందిని అప్రమత్తం చేశారు. సూపరింటెండెంట్ ప్రభావతికి సమాచారం అందించారు. రెండున్నర గంటల సమయంలో చికిత్స ప్రారంభమైంది. ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న సలోమీ అనే మహిళ మృతి చెందింది.

ఈ ఘటన గురించి తెలియగానే మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్యే మేకతోటి సుచరిత, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ ఆస్పత్రికి వచ్చి చికిత్సపొందుతున్న వారిని పరామర్శించారు. క్షతగాత్రులను కేంద్రమంత్రి ప్రవీణ్‌పరివార్, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జి.రాజకుమారి పరామర్శించారు. మార్చురీలో ఉన్న మృతదేహాలకు పోస్టుమార్టం చేయించి స్వగ్రామానికి తరలించారు. మృతుల కుటుంబాలకు వైఎస్సార్ బీమా కింద రూ.5 లక్షలు అందిస్తామని మంత్రి రాంబాబు ప్రకటించారు. తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.25 వేలు పరిహారం ఇస్తామని చెప్పారు.

కొండేపాడు ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు రెక్కాడితే గాని డొక్కాడని వ్యవసాయ కార్మికులుగా పొలం పనులు చేసుకుని జీవిస్తున్నారు. వీరంతా ప్రస్తుతం వేసవిలో ఉపాధి పనులకు వెళు_న్నట్టు గ్రామస్తులు తెలిపారు. మహిళలంతా

2లో

మామిడి ఝాన్సీరాణి

మిక్కిలి నాగమ్మ

కట్టా నిర్మల

గరికపూడి రత్నకుమారి

గనికపూడి సలోమి

గనికపూడి సుహాసిని

ధర్నాలో మహిళలు, నాయకులు

దళితులు సాగు చేసుకునే భూములకు పట్టాలివ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు
- గురజాల ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా

వార్త మెయిన్‌లో

వల్లభనేని సాంబశివరావు చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పిస్తున్న పి.మధు తదితరులు

ప్రజల మనిషి సాంబశివరావు

- ఆయన ఆశయాల ఆచరణే నిజమైన నివాళి
- సంస్మరణ సభలో వక్తలు

వార్త మెయిన్‌లో

చెరువులో దూకి విద్యార్థిని ఆత్మహత్య

ప్రజాశక్తి - పెదనందిపాడు

కాలేజీకి వెళ్లాల్సిన రోజునే ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని రావిపాడులో సోమవారం వెలుగు చూసింది. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. రావిపాడుకు చెందిన కోటపాటి పవిత్ర (20) చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం పూర్తిచేసుకుంది. రెండో సంవత్సరం తరగతులకు సోమవారం నుండి వెళ్లాల్సి ఉంది. ఈ క్రమంలో ఆదివారం అర్ధరాత్రి

2లో

చేనేత సమస్యలపై 19న ధర్నా

కలెక్టరేట్‌కు కార్మికులంతా తరలిరావాలని సంఘం పిలుపు

ప్రజాశక్తి-సత్తెనపల్లి

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ వద్ద 19న చేపట్టే ధర్నాకు చేనేత కార్మికులంతా తరలిరావాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక ఫణిదం చేనేత సొసైటీ భవనంలో సోమవారం నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన బాలకృష్ణ మాట్లాడుతూ అద్భుతమైన కళాఖండాలను సృష్టించిన చేనేత నేడు కష్టాల్లో చిక్కుకుందని, పాలకవర్గాల విధానాలకు

2లో


మాట్లాడుతున్న బాలకృష్ణ

సిఎం పల్నాడు పర్యటన ఖరారు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 12వ తేదీన పల్నాడు జిల్లాకు రానున్నారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో క్రోసూరుకు వస్తారని, క్రోసూరు మోడల్ స్కూల్‌లో జగనన్న విద్యాకానుకలను పంపిణీ చేస్తారని తెలిపారు. రూ.149 కోట్లతో అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డుకు శంకుస్థాపన చేస్తారని, రూ. 60కోట్లతో మాదిపాడు వద్ద కృష్ణానదిపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. క్రోసూరులో రూ.7.25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీని సిఎం ప్రారంభిస్తారని ఎమ్మెల్యే తెలిపారు. వైసిపి శ్రేణులు భారీగా హాజరవ్వాలని కోరారు.

మూణ్ణెల్లపాటు పర్యావరణహిత కార్యక్రమాలు

అధికారులకు పల్నాడు జెసి ఆదేశం

ప్రజాశక్తి - నరసరావుపేట

మొక్కలు నాటుతున్న జాయింట్ కలెక్టర్

పర్యావరణ హిత జీవన విధానం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సూచించారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన హాలులో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై జెసి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారులంతా వారి పరిధిలో మూడు నెలలపాటు పర్యావరణహిత కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. పర్యావరణహిత పరంగా అనుసరించే

2లో

సంతకాలు సేకరిస్తున్న నాయకులు

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు క్లైమ్స్ విడుదల చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు బకాయి ఉన్న క్లైమ్స్‌ను విడుదల చేయాలని, సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని గుంటూరు నగర భవన నిర్మాణ కార్మిక సంఘం(సిఐటియు) ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసింవలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కంకర గుంట గేటు సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికుల సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి భవన నిర్మాణ కార్మికులకు బోర్డు నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలు నిలిపివేసి, ఆ నగదును ప్రభుత్వం ఇతర అవసరాలకు ఉపయోగించిందని, కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. సంక్షేమ బోర్డు కొనసాగించాలని ఎమ్మెల్యేలకు, మంత్రులకు వినతిపత్రాలు ఇవ్వనున్నామని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు దొడ్డా కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు ఆది నికల్సన్, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

మున్సిపల్ కాంట్రాక్ట్,అవుట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయండి

ప్రజాశక్తి-తాడేపల్లి

రాష్ట్రంలో పని చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు డిమాండ్ చేశారు. సోమవారం తాడేపల్లి పట్టణంలోని కృష్ణనగర్ పాత పంచాయతీ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ నెల 8వ తేదీన మున్సిపల్ ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర జాతా కృష్ణ నగర్ రానుందని చెప్పారు. మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్రంలో 40 శాతం పట్టణంలో నివశిస్తున్న ప్రజలకు సేవ చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం నేటికీ అమలు జరగడంలేదని అన్నారు. ఇప్పటికైనా హామీలను అమలు చేయాలని కోరారు. సిఐటియు నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఎఎన్‌యు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి-ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటి ఇంజినీరింగ్ ఎంట్రన్స్ టెస్ట్ -2023 ను జూన్ 25వ తేదీన నిర్వహించనున్నట్లు వర్సిటీ విసి ఆచార్య పి. రాజశేఖర్ తెలిపారు. జూన్ 5 నుండి జూన్ 19 వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు.అభ్యర్థులు రూ.750 చెల్లించి దరఖాస్తు చేసు కోవాలన్నారు . జూన్ 22 వరకు రూ.750లు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసు కోవడానికి అవకాశం కల్పించారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జూన్ 23 నుండి www.anu.ac.in, www.anucet.in వెబ్ సైట్ ల నుండి హాల్ టికెట్ల ను డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. జూన్ 25న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని, జూన్ 27న ఫలితాలు విడుదల చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అర్హులైన న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - గుంటూరు లీగల్

అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ న్యాయవాదులకు రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ న్యాయవాదుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పుసులూరి జీవరత్నం (జీవ) అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ న్యాయవాదుల సమావేశం జి బి ఏ నూతన భవనం ఎదురుగా ఉన్న పీపీల ఛాంబర్ లో సోమవారం జరిగింది.

కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాజీ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న జీవ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన వివిధ పథకాలతో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలిపారు. జూనియర్ న్యాయవాదులు ప్రాక్టీస్‌లో రాణించేందుకు లానేస్తం పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌ను మళ్ళీ సీఎం చేసుకునేందుకు

మాట్లాడుతున్న జీవరత్నం

అందరూ కృషి చేయాలని సూచించారు. వివిధ పోస్టుల నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ న్యాయవాదులు ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, దీనిని అధిగమించేందుకు త్వరలోనే సీఎంను కలిసి వినతి పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. సీఎం సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నట్లు చెప్పారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సిహెచ్. వి. సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సుద్దకట్టు అంజయ్య, రాష్ట్ర మహిళా కార్యదర్శి చైతన్య జిల్లా కార్యదర్శి మాతంగి మాధవి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ న్యాయవాదులు పాల్గొన్నారు.

12న కౌలు రైతుల పాదయాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తెనాలి

పోస్టర్ ఆవిష్కరణలో సాంబిరెడ్డి, రైతులు

కౌలు రైతుల సమస్యలపై ఈనెల 12న విజయవాడ నుంచి మంగళగిరి సిసిఎల్ఎ కార్యాలయం వరకూ చేపట్టిన పాద యాత్రను జయప్రదం చేయాలని ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక ఐతానగర్‌లో సోమవారం పాదయాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మాట్లాడుతూ భూ యజమానితో సంబంధం లేకుండా, భూమిని సాగు చేస్తున్న కౌలు రైతుకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం 2011 సాగుదారు చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి, 2019 చట్టంలో భూ యజమాని ఆమోదం ఉంటేనే కౌలు రైతుకు కార్డు ఇవ్వాలన్న నిబంధన తెచ్చిందని, ఇది కౌలు రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. ఆయా సమస్యంలపై చేపట్టిన పాదయాత్రలో కౌలు రైతులు అధికంగా పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల చిట్టిబాబు, వి.సుమలత, వి.రోశయ్య, కె.సూర్యం, ఎ.దావీదు, ఎం.నాగభూషణం, జి.శ్రీను, జీవరత్నం, సుధాకర్ పాల్గొన్నారు.

మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజినీరింగ్ కాలేజీకి స్వయం ప్రతిపత్తి హోదా

ప్రజాశక్తి-గుంటూరు

పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య మహిళా ఇంజి నీరింగ్ కాలేజీకి స్వయం ప్రతి పత్తి హోదా లభించిందని కళా శాల ఛైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్లు తెలియజేశారు. స్వయం ప్రతిపత్తి వల్ల కళాశాలకు తమ సొంత పాఠ్యప్రణాళికలు ఏర్పాటు చేయ టంతో పాటు, పరీక్షలు నిర్వహించటం, డిగ్రీలు ప్రదానం చేయటంతో సహా తమ వ్యవహారాలను నిర్వహించటానికి స్వయం ప్రతిపత్తి కలిగిన ఉన్నత విద్యా సంస్థలతో పోటీ పడుతున్నామని చెప్పారు. గత రెండేళ్లలో ఎన్‌బిఎ, నాక్, ఎ ప్లస్‌తోపాటు అటానమస్ రావటంతో ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కొ న్నారు. 202ఈ విద్యా సంవత్సరంలో కొత్తగా చేరబోయే విద్యార్థులకు అటా నమస్ హోదా వర్తిస్తుందని కళాశాల డీన్ డాక్టర్ పోపూరి రమేష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ పాటిబండ్ల నాగేశ్వరరావు, డాక్టర్ దేవిరెడ్డి శ్రీనివాసకుమార్, ప్రొఫెసర్ జంపని కిషోర్‌బాబు తదితరులు పాల్గొని, కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

అటానమస్ ధృవపత్రాలతో కళాశాల ఛైర్మన్, తదితరులు

మాటలకందని విషాదం

(మొదటి పేజీ తరువాయి)

పొద్దున్నే ఉపాధి హామీ పనులకు వెళ్లారు. 11 గంటలకు పని నుండి హడావుడిగా జూపూడికి బయలుదేరారు. అప్పటికే ఎండ ముదరడంతో కొంతమంది ట్రాక్టర్ దగ్గరకు వచ్చి కూడా వెనక్కు వెళ్లారు. మిగతావారు గ్రామంలోని సామేలుకు చెందిన ట్రాక్టర్‌లో 40 మంది వరకూ బయలుదేరగా ట్రాక్టర్‌ను సామేలు మేనల్లుడు కుర్రి ప్రశాంత్ నడుపుతున్నాడు. ప్రమాద సమయంలో ప్రశాంత్ ట్రాక్టర్ నుండి దూకి ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. ఘటనా స్థలిని పరిశీలించిన గుంటూరు దక్షిణ మండలం డీఎస్పీ షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ అతివేగం, అజాగ్రత్త వల్లే ప్రమాదం జరిగిందని చెప్పారు. ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. మృతుల్లో ఒకరైన మామిడి ఝాన్సీ భర్త మూడేళ్ల కిందటే అనారోగ్యంతో మృతి చెందగా ఇద్దరు కుమారులనూ ఆమే జాగ్రత్తగా చూసుకుంటూ చదివిస్తోంది. ఇద్దరు కుమారుల్లో ఒకరు ఇటీవలే ప్రైవేటు ఉద్యోగంలో చేరగా మరో కుమారుడు ఇంజినీరింగ్ చదువు కుంటున్నాడు. కూలీ పనులే ఆధారంగా జీవించే ఝాన్సీ తమకున్న కొద్దిపాటి పొలాన్ని అమ్ముకుని సొంతిల్లు నిర్మించుకుని తన ఇద్దరు కుమారులకు పెళ్లిల్లు చేయాలనే ప్రయత్నంలో ఉన్నారు. ఆమె కలలను కల్లలు చేస్తూ ప్రమాదం ఆమె ప్రాణాన్ని బలిగొంది.

జిజిహెచ్‌లో బాధితులకు కేంద్ర, రాష్ట్ర మంత్రుల పరామర్శ

మూణ్ణెల్లపాటు పర్యావరణహిత కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)

విధానాల తీరును నివేదిక రూపంలో ఇవ్వాలని ప్రణాళిక పత్రాలను అందించారు. మూడు నెలల తర్వాత వచ్చిన మార్పును, తీసుకున్న చర్యలపై ప్రత్యేకంగా తాను క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తానన్నారు. ఈ మేరకు జిల్లా అధికారులంతా పర్యావరణహిత కార్యక్రమాలు, చేపట్టే పనులను ప్రత్యేకంగా తయారు చేసి జెసికి అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ వినాయకం, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలపై 19న ధర్నా

(మొదటి పేజీ తరువాయి)

చేనేతలు బలవుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో చేనేత రంగ పరిరక్షణకు ప్రభుత్వాలు పూనుకోవాలని, నిల్వ ఉన్న చేనేత వస్త్రాలను తక్షణమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేతకు 11 రకాల వస్త్రాల రిజర్వేషన్ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. చిలపనూలు చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీని తక్షణమే రద్దు చేయాలని, నేతన్న నేస్తం పథకాన్ని షెడ్డు మగ్గాల నేతలకు, ఉపవృత్తుల కార్మికులకు వర్తింపజేయాలని కోరారు. చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చును పాలుకులే అధికం చేస్తూ మార్కెట్లో మిల్లు వస్త్రాలతో పోటీ పడలేని స్థితికి చేనేత పరిశ్రమని నెట్టివేస్తున్నారని విమర్శించారు. చేనేతకు అవసరమైన చిలపల నూలు ఉత్పత్తి నియమావళిని నూలు విల్లులు యజమాన్యాలు ఉల్లంఘిస్తుంటే ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూన్నాయని, చిలపనూలు ధరలు విపరీతంగా పెరిగిపోవడానికి దోహదపడుతున్నాయని మండిపడ్డారు. సదస్సుకు అధ్యక్షత వహించిన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.శివదుర్గారావు మాట్లాడుతూ చేనేత పరిశ్రమను కాపాడుకునేందుకు, చేనేత కార్మికుల ఆకలి చావులను అరికట్టేందుకు అందరం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. సదస్సులో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మాం, నాయకులు పి.ప్రభాకర్, జి.సుసులోవ్, బి.పానకాలు, దిబ్బయ్య, ఎం.బాబురాజు, నాగలక్ష్మి, మల్లేశ్వరి, ఎం.భారతి, కె.జోజి, ఎం.శాంతారావు, సిహెచ్.చరారి పాల్గొన్నారు.

చెరువులో దూకి విద్యార్థిని ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఒంటిగంటన్నర తర్వాత ఆమె కనిపించలేదు. దీంతో ఆందోళనకు గురైన తల్లిదండ్రులు వెదుకులాట ప్రారంభించడంతోపాటు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులూ గ్రామానికి చేరుకుని గాలింపు చేపట్టారు. మృతురాలి ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి వాటి సిగ్నల్‌ను పరిశీలించగా ఫోన్ స్థానిక చెరువు కట్ట మీద ఉన్నట్లు గుర్తించి వెళ్లి పరిశీలించారు. అక్కడ ఫోన్ ఉండడంతో చెరువులో పరిశీలించగా ఆమె మృతదేహం కనిపించింది. దీంతో చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు భావిస్తున్నారు. అయితే ఇలా ఎందుకు జరిగిందో తమకూ అర్థం కావడం లేదని, చదువులోనూ పవిత్ర బాగానే రాణించేదని కుటుంబీకులు చెబుతున్నారు. వారి ఫిర్యాదులో పోలీసులు కేసు నమోదు చేశారు. మృతురాలికి తల్లిదండ్రులతోపాటు ఇంటర్ చదివే తమ్ముడు ఉన్నాడు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ బి.జనార్ధనరావు, వెనుక వరుసలో నిందితులు (ముసుగులో)

పాతకక్షల వల్లే యువకుని హత్య

ముగ్గుర్ని అరెస్టు చేసిన పోలీసులు - కత్తులు, బైక్ స్వాధీనం

ప్రజాశక్తి-తెనాలి

యువకుని దారుణ హత్యకు పాత కక్షలే కారణమని డీఎస్పీ బి.జనార్ధనరావు తెలిపారు. ఈనెల ఒకటిన పాండురంగపేటకు చెందిన మట్టే ప్రశాంత్ (26) చెంచుపేట నవోదయ కళ్యాణ మండపం రోడ్డులో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ముసుగులు ధరించిన వారు కత్తులతో పొడిచి చంపారు. ఈ ఘటనపై డీఎస్పీ సారధ్యంలో కేసు నమోదు చేసిన త్రీటౌన్ పోలీసులు నిందితులైన పాండురగపేటకు చెందిన వేల్పూరి వెంకటేశ్వరరావు అలియాస్ నంద, గండికోట సాంబశివరావు అలియాస్ సాంబ, రెడ్డి ఆదిలక్ష్మిని ఆదివారం సాయంత్రం అరెస్ట్ చేశారు. ఈ మేరకు వివరాలను త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం వెల్లడించారు. మృతుని తల్లి మట్టే జయలత పాండురంగపేటలో నివాసం ఉంటారు. అమె ఇంటికి సమీపంలో ఉండే రెడ్డి ఆదిలక్ష్మి, రెడ్డి మహేంద్ర, తాడిశెట్టి వెంకాయమ్మ, గండికోట సాంబశివరావు తదితరులతో గతేడాది గొడవలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆదిలక్ష్మి, మరికొందరు మహిళలు జయలతపై దాడి చేశారు. దీనిపై జయలత పోలీసులకు ఫిర్యాదు చేయటంతో కేసు విచారణలో ఉంది. ఆదిలక్ష్మి, ఇంకా కొంతమంది మహిళలు ఈ కేసులో వాయిదాలకు తిరుగుతున్నారు. కేసులో రాజీపడాలని జయలతను, ఆమె కుమారుడు ప్రశాంత్‌ను ఆదిలక్ష్మి, వేల్పూరి వెంకటేశ్వరరావు అలియాస్ నంద కోరారు. దీనికి జయలత నిరాకరించగా, ప్రశాంత్ మాత్రం కేసు రాజీ పడాలంటే రూ.2 లక్షలు ఇవ్వాలన్నాడు. అంత మొత్తం చెల్లించలేమని వారు చెప్పడంతో వారిని ప్రశాంత్ ఎగతాళిగా మాట్లాడాడు. దీంతో అతనిపై అదిలక్ష్మి, నంద, గండికోట సాంబశివరావు కోపం పెంచుకున్నారు. ప్రశాంత్‌ను అంతమొందించాలనే నిర్ణయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో ఈనెల ఒకటిన ఉదయం ఒంటరిగా వెళుతున్న ప్రశాంత్‌ను గమనించి, ఆదిలక్ష్మి వద్ద దాచి ఉంచిన కత్తులతో బైక్‌పై వేల్పూరి వెంకటేశ్వరరావు, గండికోట సాంబశివరావు వెంబడించారు. చెంచుపేట నవోదయ కళ్యాణ మండపం వద్ద ప్రశాంత్ తనకు తెలిసిన వారితో మాట్లాడుతుండగా అక్కడికి చేరుకున్న దుండగులు విచక్షణా రహితంగా కత్తులతో దాడి చేసి అతడిని హతమార్చి పరారయ్యారు. నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు హత్యకు ఉపయోగించిన కత్తులను, బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించిన త్రీటౌన్ సిఐ యు.శ్రీనివాసులు, ఎస్ఐ విజయ్‌కుమార్, సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలు స్వాధీనం

ప్రజాశక్తి - పెదనందిపాడు

మండలంలోని కొప్పర్రులో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం సీసాలను స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో పొన్నూరు సిఐ ఎం.సుకన్య ఆధ్వర్యంలో పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. గ్రామానికి చెందిన షేక్ మహిళ తన ఇంట్లో దాచిన 25 సిల్వర్ స్ట్రిప్ క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితురాలిని కోర్టులో హాజరుపర్చినట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల్లో ఎస్ఐ గీత, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తి వివాదంలో సోదరుని కుమారుడిపై దాడి

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆస్తి కోసం సోదరుని కొడుకుపై దాడి చేసిన ఘటన ఉండవల్లిలో సోమవారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఉండవల్లికి చెందిన తాండ్ర కిషోర్‌కు తన సోదరునితో ఆస్తి సంబంధిత వివాదాలున్నాయి. తనకు రావాల్సిన ఆస్తి విషయమై కిషోర్ రోజూ మద్యం సేవించి సోదరుడు తాండవకృష్ణను దుర్భాషలాడుతుండేవాడు. సోమవారమూ ఇదే జరగగా గొడవ తారాస్థాయికి చేరి కత్తులతో దాడి చేసుకునే దశకు వచ్చింది. ఇదే క్రమంలో తాండవకృష్ణ కుమారుడు దినేష్‌పై కిషోర్ దాడి చేయడంతో చేతికి బలమైన గాయమైంది. క్షతగాత్రుని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

IN THE COURT OF THE PRL.JUNIOR CIVIL JUDGE: TENALI
O.S.NO.212/2023

Between:
Vintha Siva Nagabhushana Reddy ...Plaintiff
And
Paladugu Siva Koteswara Rao ...Defendant

Defendant:-
Paladugu Siva Koteswara Rao,
S/o Venkateswarlu, R/o D.No.1-141,
Sangamjagarlamudi Village, Tenali Mandal
Guntur Dist.

పై నెంబరు దావా లో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం మీరు ది.13-06-2023వ తేదిన ఉదయం గం.10-30 ని॥లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా గానీ, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని మీకు తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదా:13-06-2023,
సమయం ఉ.గం॥10-30 ని॥లకు

P.Ravindra Babu,
K.Srinivasa Rao,
వాది తరపు అడ్వకేట్స్, తెనాలి,
Cell:9848356442

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE:TENALI
SOP 51/2023

Between:
Chamarthy Gopal Krishna ...Petitioner
V/s
Nill ...Respondant

పై నెంబరు దావాలో Petitioner శ్రీ కోర్టు వారు General Notice కి వేసి ఉన్నారు. పై తెలుపబడిన Petitioner LIC Policy Bonds another bonds తీసుకొనులాగా శ్రీ కోర్టు ఆర్డరు వేసి ఉన్నారు. ఇందు నిమిత్తం ఎవ్వరికి అయిన అభ్యంతరం ఉన్న యెడల ది.21-06-2023న ఉదయం 10-30 గం.లకు కోర్టు వారికి తెలియజేయవలసిందిగా కోరడం అయింది.

వాయిదా:21-06-2023
Tenali,
25/5/23

P.Ravindra Babu, K.Srinivasa Rao,
Ch.Sarada, A.Srinivasa Kumari,
Advocates, Tenali,
Cell.No.9848356442.

General Notice
IN THE COURT OF THE HON'BLE PRL.SENIOR CIVIL JUDGE::GUNTUR
S.O.P.No:38/2023

Between:
1)Pallapotu Venkata Hymathi,W/o. Pailapotu Lakshmi Narasimha Rao, R/o.32- 14-7, G-3 Siva Apartment, Sivalayam Street, Mogalrajpuram, Vijayawada-520010,
2) Desu Kusuma Kumari,W/o. Desu Laithananda Kumar, R/o. Quarter No. 1, street no.7, sedor -9, Civic Centre, Bhilai Durg, Chattisgarh-490006,
3) Garlapati Prabhakara Rao,S/o.Late Garlapati Venkata Siva Subba Rao,4) Garlapati Kalyan Chakravarthi,S/o. late Garlapati Venkata Siva Subba Rao,R3 & R4 are R/o.24-11-203, 1 st floor, 7 th lane street. R.Agraharam, Guntur-522003
....Petitioners
And
Nill ....Respondents

పై నెంబరు O.P లోని పిటీషనర్లు, గార్లపాటి వెంకట శివ సుబ్బారావు జీవించియున్న కాలంలో Franklin Templeton India వారి Net Asset Value (NAV) 5917.759 యూనిట్లను కొనుగోలు చేసియున్నారు. సదరు గార్లపాటి వెంకట శివ సుబ్బారావు ది.27-05-2021న మరణించిన దర్మిలా ఆయన పేరుతో గల యూనిట్లను పిటీషనర్ల పేర్లతో మార్చుకొనుటకు వారసత్వ సర్టిఫికెట్ కోరకు దాఖలు చేయగా శ్రీకోర్టు వారు జనరల్ నోటీసు నిమిత్తము ది:16-06-2023కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 16-06-2023

A.R.SRINIVAS MURTHI,
Advocate for Petitioners,Guntur.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ శ్రీయుత సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
ఒ.యస్.నెం.394/2013 ఇన్ ఐ.ఎ.నెం.1735/2015

బిట్వీన్:
షేక్ దరియాబి భర్త.రసూల్ @ రసూల్ సాహెబ్ ...ప్రపోస్డ్ వాది
ఎదిరి
పఠాన్ రహిమూన్ W/o బాషు ...ప్రతివాది

<u>నోటీసు టు</u>
పఠాన్ రహిమూన్ W/o బాషు,
శారదా కాలని, 17వ లైను,
గుంటూరు సిటి & మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం.17352015 లో ప్రపోస్డ్ వాది పలుమార్లు కోర్టు వారి అనుమతితో సమన్లు పంపినప్పటికి మీరు బుద్ధి పూర్వకంగా తిరస్కరిస్తున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది. సదరు వాయిదా 13-06-2023న. కావున ఆ తేదిన మీరు నేరుగా గాని మీ వకీలు ద్వారా గాని హాజరై మీ వాదనలు వినిపించవలసి ఉన్నది. లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టువారు తీర్మానించెదరు.

సత్తెనపల్లి,
తేది:05-06-2023

ఇట్లు
ఉల్లం శేషగిరిరావు,
యమ్.ఎ.,యమ్.ఎస్సి.,యమ్.ఎల్
న్యాయవాది.

CHANGE OF NAME

I, **PONNAMANENI LAVANYA** (Old Name) D/o Pinnamaneni Koteswara Rao, R/o Door No. 14-5-19, 16th Ward, Srinagar Colony, Netaji Nagar, Nidubrolu, Ponnur-522124 Changing my name from **PONNAMANENI LAVANYA** (Old Name) to **PINNAMANENI LAVANYA** (New Name). Hence forth I am being called as **PINNAMANENI LAVANYA** for all purposes.

CHANGE OF NAME

I, **PINAMANENI LAVANYA** (Old Name) D/o Pinnamaneni Koteswara Rao, R/o Door No. 14-5-19, 16th Ward, Srinagar Colony, Netaji Nagar, Nidubrolu, Ponnur-522124 Changing my name from **PINAMANENI LAVANYA** (Old Name) to **PINNAMANENI LAVANYA** (New Name). Hence forth I am being called as **PINNAMANENI LAVANYA** for all purposes.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
<u>IA 447/2022</u>
in
<u>OS 52/2016</u>

Between:-
దమ్మాలపాటి వెంకట ప్రసాద్ వగైరాలు ..పిటీషనర్లు
మరియు
వజ్జా సత్యనారాయణ వగైరాలు .... రెస్పాండెంట్లు
To
R5 వజ్జా సతీష్ బాబు S/o లేటు ఆంజనేయులు
ఇర్లపాడు, H/o పొట్లూరు, శావల్యపురం మండలం,
పల్నాడు జిల్లా.

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.21-06-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

తేది: 21-06-2023 **ఇట్లు**
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
<u>IA 446/2022</u>
in
<u>OS 52/2016</u>

Between:-
దమ్మాలపాటి వెంకటప్రసాద్ వగైరాలు ..పిటీషనర్లు
మరియు
వజ్జా సత్యనారాయణ వగైరాలు .... రెస్పాండెంట్లు
To
R5 వజ్జా సతీష్ బాబు S/o లేటు ఆంజనేయులు
ఇర్లపాడు, H/o పొట్లూరు, శావల్యపురం మండలం,
పల్నాడు జిల్లా.

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.21-06-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

తేది: 21-06-2023 **ఇట్లు**
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

IA నోటీసు
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
<u>IA 445/2022</u>
in
<u>OS 52/2016</u>

Between:-
దమ్మాలపాటి వెంకటప్రసాద్ వగైరాలు ..పిటీషనర్లు
మరియు
వజ్జా సత్యనారాయణ వగైరాలు .... రెస్పాండెంట్లు
To
R5 వజ్జా సతీష్ బాబు S/o లేటు ఆంజనేయులు
ఇర్లపాడు, H/o పొట్లూరు, శావల్యపురం మండలం,
పల్నాడు జిల్లా.

పై నంబరు గల పిటీషను మీపై దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు నోటీసులు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది.21-06-2023 న ఉ. 10-30 ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయముగా గానీ వకీలు గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనియెడల మీ పరోక్షమునందు పిటిషను విచారించి తీర్మానించబడును.

(కోర్టు వారి అనుమతితో)

తేది: 21-06-2023 **ఇట్లు**
రావి సత్యనారాయణ
రావి శ్రీనివాసరావు
CH. శ్రీరమణి
న్యాయవాదులు, పర్చూరు.

మహారాజ శ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
<u>IA 26/21</u> in
<u>OS.No.160/2021</u>

Between:-
అడ్డగడ రామయ్య ....వాది
మరియు
పిన్నాక వెంకటప్పయ్య (died) & ఇతరులు ... ప్రతివాదులు

To.
1) పిన్నాక ప్రసాద్, S/o. వెంకటప్పయ్య,
54 సం.లు, డోర్ నెం. 401, 4వలైను,
శారగా ఆపార్టమెంట్స్,గుజ్జనగుండ్ల , గుంటూరు
D.M.C., గుంటూరు జిల్లా, (2వ ప్రతివాది)
2) చిమటా పద్మావతి, W/o హరిబాబు
52 సం.లు. H.No.503 శ్రీనివాస అపార్ట్మెంటు,
1 వ లైను, గుజ్జనగుండ్ల గుంటూరు
D.M.C., గుంటూరు జిల్లా (3వ ప్రతివాది)

పై నెంబరు దావాలో మీకు ఎన్నిసార్లు పై కోర్టు వారు దావా సమన్లు పంపించిననూ మీకు నోటీసులు ముట్టని కారణంగా ఈ పేపరు పబ్లికేషన్ను ద్వారా ది. 19-6-2023 కి మీకు నోటీసు నిమిత్తం వాయిదా అయ్యి వున్నది. కావున వాయిదా రోజున కోర్టు వారి ఎదుట ఉ.10-30 ని.లకు మీరు గాని మీ తరుపు వకీలు గారు ద్వారా హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు లేనిచో మీ పరోక్షముందు తీర్మానించబడును.

వాయిదా తేదీ: 19/6/2023

// కోర్టు వారి ఉత్తర్వులతో//

ఇట్లు
Telanakula Suresh Babu,
B.Com,LL.B.,
Advocate, Parchur-523169
Cell:- 9440333262

భూ సమస్యలపై ఫిర్యాదుల వెల్లువ

ఫిర్యాదులు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాం ప్రసాద్

ప్రజాశక్తి - నరసరావుపేట

కలెక్టరేట్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందన హాలులో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తరలివచ్చారు. వివిధ అంశాలపై 126 ఫిర్యాదులను అందజేయగా వాటిని జెసి ఎ.శ్యాంప్రసాద్, డిఆర్‌ఒ వినాయకం స్వీకరించారు. సంబంధిత అధికారులకు వాటిని బదిలీ చేసి సత్వర పరిష్కారానికి ఆదేశించారు. అర్జిదార్లకు రెంటచింతల ప్రాంతానికి చెందిన గుంటక వెంకట ధర్మ కోటిరెడ్డి తండ్రి పుల్లారెడ్డి జ్ఞాపకార్థం భోజనం సమకూర్చగా వారిని జెసి సత్కరించారు.

పొలం వెళ్లే డొంక రోడ్డును ఆక్రమించారు

1994లో 1.03 ఎకరాల చివరి భూమిని రుద్రాల చిన్న అచ్చారావు ద్వారా కొనుగోలు చేశానని, పొలం కొనుగోలు సమయంలో తమ పొలానికి తూర్పు వైపు డొంక రోడ్డు ఉండగా ఇటీవల తమ పొలంలో ఎండు గడ్డిని ఇంటికి తరలిస్తుండగా పై వైపున పొలం ఉన్న సమీప బంధువులు గంటెల దావీదు, ప్రకాష్, అన్నపూర్ణమ్మ తమ పొలం వైపు రావొద్దంటూ దౌర్జన్యం చేశారని మాచవరానికి చెందిన గంటెల నాగలక్ష్మీ ఫిర్యాదు చేశారు. బాట ఉన్నట్లు కొనుగోలు సమయంలో సాక్షి సంతకం చేసినవారే ఇప్పుడు దౌర్జన్యం చేస్తున్నారని, పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం లేదని చెప్పారు.

రీసర్వే తర్వాత భూ సమస్య

సర్వే నం. 83,84లో 1.44 ఎకరాల పొలంలో కుమార్తెకు పసుపు కుంకుమ కింద 1.26 ఎకరాలు ఇవ్వగా మిగతా 18 సెంట్లు ఇటీవల జరిగిన రీ సర్వే అనంతరం అడంగల్‌లో కనిపించడం లేదని నాదెండ్ల మండలం కనపర్రుకు చెందిన పావులూరి రాములమ్మ ఫిర్యాదు చేశారు. దీనిపై తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా, రెవెన్యూ అధికారుల చుట్టూ తిరిగినా స్పందించడం లేదని వాపోయారు.

ఆస్తిని తమ్ముడే కాజేశాడు

బతికి ఉన్నంత వరకు ఆస్థి పంపకాలు చేసేది లేదని చెప్పిన నూజెండ్ల మండలం చెరువుకొమ్ములపాలెం గ్రామానికి చెందిన తండ్రి పారా పెద్ద వీరయ్య 2019 లో అనారోగ్యంతో మతి చెందారని తండ్రి పోయిన బాధలో ఆస్థి పంపకాలు గురించి మాట్లాడకుండా ఉండడాన్ని అలుసుగా తీసుకున్న సోదరుడు గోవిందరాజులు నూజెండ్ల తహశీల్దార్ తో కుమ్మక్కై తన తండ్రికి ఒక్కడినే వారసత్వమని నకిలీ వారసత్వ పత్రం సష్టించి 8 ఎకరాల పొలాన్ని కాజేశాడని దీనికి సంబంధించిన ఆధారాలతో బయటపెట్టడంతో రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ తహశీల్దార్ కు రూ 5 వేలు జరిమానా విధించారని అయినప్పటికీ తండ్రి ద్వారా తనకు వారసత్వంగా రావాల్సిన పొలం విషయంలో న్యాయం జరగలేదని విచారణ జరిపి న్యాయం గుంటూరు పట్టణం భాగ్యనగర్ కు చెందిన పారా పద్మావతి స్పందనలో ఫిర్యాదు చేశారు.

పొలాన్ని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయండి

తనకు వారసత్వంగా సంక్రమించిన 3.50 ఎకరాల పొలాన్ని తన పేరిట వెబ్ ల్యాండ్‌లో నమోదు చేయాలని నెలల తరబడి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని దాచేపల్లి మండలం పెదగార్లపాడుకు చెందిన మేకల కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. కేసనపల్లి రెవెన్యూ పరిధిలో తక్కెళ్లపాడు శివార్లలో ఉన్న తన భూమి సాగు పెట్టుబడి కోసం భూమిపై బ్యాంక్ రుణం కోసం దరఖాస్తు చేయగా పొలం వెబ్ ల్యాండ్‌లో లేదని బ్యాంక్ అధికారులు తెలిపారని చెప్పారు.

పొలాన్ని ఆక్రమించాలని యత్నం

భూమి లేని పేదలకు 2005లో రొంపిచర్ల తహశీల్దార్ హక్కులు కల్పిస్తూ పట్టా మంజూరు చేశారని, అప్పటి నుండి సాగు చేసుకుంటున్నామని రొంపిచర్ల మండలం తురిమెళ్లకు చెందిన పోలేపోగు సత్యవేదం ఫిర్యాదు చేశారు. తన భూమిపై గ్రామానికి చెందిన కాటం శ్రీనివాసరావు కన్నేశాడని, పొలంవైపు వస్తే చంపేస్తామంటూ బెదిరిస్తున్నాడని చెప్పారు. దీనిపై విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు.

పింఛను పునరుద్ధరణ కోసం వినతి

తన ప్రభుత్వం ఉద్యోగం కాగా ప్రస్తుతం పదవి విరమణ పొందిందని, తన కుటుంబ పోషణకు పెన్షనే ఆధారమని నరసరావుపేటకు చెందిన ఓలేటి సత్య నారాయణ తెలిపారు. వికలాంగుణ్ణయిన తాను సోదరి వద్ద ఉంటున్నాని, హౌస్ మ్యాపింగ్ ఒకటే కావడంతో తనకు వస్తున్న పెన్షన్‌ను నిలిపేశారని తెలిపారు. దీనిపై ఆరు నెలలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం దక్కలేదని వాపోయారు.

పొలంలోకి వెళ్లనీయడం లేదు

1980లో తమ కుటుంబానికి నూజెండ్ల మండలం ఐనవోలులో 2.17 ఎకరాలను ప్రభుత్వం కేటాయించగా డికె పట్టాకూడా ఇచ్చారని, అయితే ఆ పొలంలోకి వెళ్లాలంటే పై వైపు ఉన్న ఊట్ల మల్లికార్జున్, అందుగులపాటి నాగేశ్వరరావు పొలం మీదుగా వెళ్లాల్సి ఉంటుందని, ఇందుకు వారు అంగీకరించడం లేదని వినుకొండ పట్టణంలోని హనుమాన్ నగర్‌కు చెందిన గుంజి అయ్యన్న ఫిర్యాదు చేశారు. పొలాన్ని దున్నుకోవడానికి అరక ట్రాక్టర్‌ను వెళ్లనీయకుండా అడ్డుకుంటున్నారని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు.

మా పొలాన్ని ఆమ్మేశారు

1996లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎకరా పొలాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, అయితే పట్టాలో మాచర్ల కృపానందం బదులు సాంబ అని తప్పుగా నమోదైందని మాచర్ల మండలం కొత్తపల్లికి చెందిన వృద్ధురాలు ఫిర్యాదు చేశారు. పట్టాలో పేరు విషయం తెలుసుకున్న అదే పేరున్న తమ బంధువు 2002లో పొలాన్ని దౌర్జన్యంగా సాగు చేస్తున్నారని, దీనిపై అధికారుల చుట్టూ తిరుగుతున్నా న్యాయం చేయలేదని, పైగా ఆ పొలాన్ని మరొకరికి విక్రయించారని, దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

మూడేళ్ల నుండి తిరుగుతున్నా

పొలాన్ని వెబ్ ల్యాండ్‌లో నమోదు కోసం మూడేళ్ల నుండి తిరుగుతున్నా రెవెన్యూ అధికారులు స్పందించడం లేదని సత్తెనపల్లి మండలం రెంటపాళ్లకు చెందిన చన్నమల్లు శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు. సర్వే రిపోర్ట్ సంబంధిత అన్ని పత్రాలున్నా తాత్సారం చేస్తున్నారని చెప్పారు.

సిఎం చెప్పిన సాయం చెక్కు ఇంకా అందలేదు

తలసేమియాతో బాధపడుతున్న తన కుమారుడి చికిత్సకు రూ.27 లక్షలవుతాయని, ఇందుకు సాయం కోసం వినుకొండకు వచ్చిన సిఎంకు విన్నవించగా తక్షణ సాయంగా రూ.లక్ష సాయం ప్రకటించారని నంతవూగులారం మండలం పరిటాల వారిపాలేనికి చెందిన గుజనబోయిన నారాయణస్వామి ఫిర్యాదు చేశారు. సిఎం సహాయ నిధి ద్వారా చిన్నారి చికిత్సకు సహకారం అందించాలని, ఆ బాధ్యతను పల్నాడు జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి అప్పగించారని, కానీ బాపట్ల జిల్లా వాసిని కావడంతో బాపట్ల కలెక్టర్‌ను కలవాలని చెప్పారని, అక్కడికి వెళ్తే పల్నాడు కలెక్టర్‌ను కలవాలంటున్నారని వివరించారు. తనకు సాయం అందించి బిడ్డను కాపాడాలని కోరారు.

చనిపోయిన వ్యక్తి పేరుతో పింఛను

క్రోసూరు మండలం దోడ్లేరుకు చెందిన పారా కిరీటి 2001లో చనిపోయారని, అయినా అతని కుమారుడు పారా సౌరయ్య 2011 నుండి తన తండ్రి బతికే ఉన్నట్లు సమీప బంధువు అయిన మరో వ్యక్తిని చూపి ఇప్పటికి 12 ఏళ్లుగా పెన్షన్ పొందుతున్నారని అదే గ్రామానికి చెందిన పారా బాబురావు ఫిర్యాదు చేశారు.

క్రీడలతో సమ భావన : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

క్రీడలతో కులమత తారతమ్యాలు తొలగిపోతాయని ఎమ్మెల్యే కాసు మాహేష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని మన్నెం పుల్లారెడ్డి జెడ్‌పి పాఠశాల ఓపెన్ వాలీబాల్ టోర్నమెంట్‌ను వైసిపి ఎస్సీ యూత్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొమ్ము ముక్కంటి అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే మాట్లాడారు. మండే ఎండలను సైతం లెక్క చేయకుండా క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొనటం హర్షించతగ్గ విషయమన్నారు. వైసిపి పట్టణ యూత్ అధ్యక్షులు మాట్లాడుతూ పిడుగురాళ్ల మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ పాఠశాల రాష్ట్రంలో అత్యధిక విద్యార్థులున్న మూడో పాఠశాలని, పాఠశాలలో వాలీబాల్ కోర్టు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం గ్రౌండ్‌ను ప్రారంభించారు.

సచివాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

44 మందిలో ఒక్కరికే గుర్తింపు కార్డు!

కౌలురైతు సంఘం సర్వే వివరాలపై అధికారులకు వినతి

ప్రజాశక్తి - క్రోసూరు

భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు (సిసిఆర్‌సి) ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండలంలోని 88 తాళ్లూరు సచివాయలంలో కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు టి.హనుమంతరావు మాట్లాడుతూ గ్రామ సభల ద్వారా వాస్తవ సాగుదారులైన కౌలురైతులను ప్రభుత్వం గుర్తించాలని, వారికి కార్డులు, ఇతర రాయితీలు, ప్రోత్సాహకాలు, పంట రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు చట్టాన్నీ సవరించాలన్నారు. 88 తాళ్లూరులో రెండ్రోజులపాటు కౌలురైతు సంఘం ఆధ్వర్యంలో 44 కుటుంబాలను సర్వే చేశామని, సెంటు భూమైనా లేని పేద కుటుంబాలు 23 ఉండగా ఒక ఎకరంలోపున్న వారు 13 కుటుంబాలు, ఆపైన మూడు కుటుంబాలే కలిగి ఉన్నాయని చెప్పారు. అయితీ ఈ 44 మందిలో ఒక్కరికే గుర్తింపు కార్డు వచ్చిందని, భూమిలో 60-70 శాతం కౌలురైతులే సాగు చేస్తున్నారని చెప్పారు. వీరికి న్యాయం చేస్తేనే వ్యవసాయం ముందుకు సాగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కె.జయబాబు, ఎ.వెంకట అప్పారావు, ఎన్.సాంబయ్య, ఏపూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైవి ఆంజనేయులతో కన్నా సమావేశం

తన విజయానికి సహకరించాలని విజ్ఞప్తి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

టిడిపి సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా కన్నా లక్ష్మీనారాయణ నియమితులైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులతో కన్నా లక్ష్మీనారాయణ సోమవారం భేటీ అయ్యారు. గుంటూరు జిల్లా తాటికొండ మండలం మోతడకలోని వైవి ఆంజనేయులు ఇంటికి వెళ్లి కొద్దిసేపు సమావేశమయ్యారు. ప్రస్తుత నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలపై చర్చించి రానున్న ఎన్నికల్లో తన విజయానికి సహకరించాలని కోరారు. ఈనెల 9న నిర్వహించే నియోజకవర్గ విస్తృత సమావేశానికి ఆహ్వానించారు. వైవి ఆంజనేయులు మాట్లాడుతూ తన సహాయ సహకారాలు నిత్యం ఉంటాయని, కన్నా విజయం కోసం కృషి చేస్తానని మద్దతు ప్రకటించారు. పార్టీ నిర్ణయమే శిరోధార్యమని, సత్తెనపల్లి అసెంబ్లీ నియోజకవర్గ సీటును ఎవరికిచ్చినా అభ్యర్థిని గెలిపించుకునే బాధ్యత మనందరిపైనా ఉందని తన అభిమానులు, అనుచరులకు వైవి ఆంజనేయులు సూచించారు. చంద్రబాబును సిఎంను చేయడమే మనందరి అంతిమ లక్ష్యమన్నారు. కన్నా లక్ష్మీనారాయణకు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని, ఆయన్ను గెలిపిద్దామని అన్నారు. అనంతరం తన అనుచరులను కన్నా లక్ష్మీనారాయణకు వైవి ఆంజనేయులు పరిచయం చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎ.అమరేశ్వరరావు, ఎల్.గజానన, బి.నాగేశ్వరరావు, ముప్పాళ్ల మాజీ ఎపిపి పి.నాగేశ్వరరావు, కె.సైదారావు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

చిప్స్‌లో కాలేజీలో..

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజి, ఎన్ఎస్ఎస్ విభాగం, ఐపిఎస్ఎఫ్, చిప్స్ చాప్టర్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు రీజనల్ ఆఫీసర్ ఎం.నారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ జీవన విధానం, ఏడు నేపథ్యాల గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జె.సుబ్బారావుతో పాటు అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అందరితో పర్యావరణాన్ని కాపాడుతాం అని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కళాశాల ఆవరణలో, హౌసింగ్ బోర్డు కాలనీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న ప్రిన్సిపాల్

డిఎల్ఎస్ఎ ఆధ్వర్యంలో ....

ప్రజాశక్తి-గుంటూరు లీగల్ :ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం సోమవారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గుంటూరు పోక్సో కోర్టు, జిల్లా న్యాయమూర్తి కె.సీతారామకృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పర్యావరణానికి ప్లాస్టిక్ ముప్పుగా ఏర్పడిందని, మనిషి జీవితం ప్లాస్టిక్‌తో ముడిపడి, చిన్న కవర్ నుంచి భారీ ఉపకరణాల వరకూ ప్లాస్టిక్ వాడుతున్నారన్నారు. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిలువరించిన నాడే మానవ జీవితం ఆనందవంతంగా కొనసాగుతుందని అన్నారు. మొక్కలు నాటటం ద్వారా కొంత మేర పర్యావరణాన్ని కాపాడుకోవచ్చున్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎ.అనిత మాట్లాడుతూ చెట్లు, అడవులు నరికి ధ్వంసం చేయటం వల్ల, వాయుకాలుష్యం వల్ల, రసాయనాల వాడకం పెరగటం వల్ల ప్రతి ఇంట్లో ఏసీలు వాడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చెట్లను కాపాడుకుంటే వేడి వాతావరణం తగ్గుతుందని, పర్యావరణాన్ని కాపాడుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు సీతా రామకృష్ణారావు, అనిత మొక్కలు నాటారు. కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ డిఫెన్స్ కౌన్సిల్ కె.జీవరత్నం, డిప్యూటీ డిఫెన్స్ కౌన్సిల్ ఇల్లా మధుబాబు, ప్యానల్ అడ్వకేట్లు సుబ్బయ్య, నవీన్, కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న న్యాయమూర్తులు

ఆర్‌విఆర్‌లో ....

ప్రజాశక్తి-గుంటూరు : పర్యావరణం ప్రభావంపైనే విశ్వంలో ప్రతి జీవి మనుగడ ఆధారపడి ఉందని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై అవగాహనకు రూపొందించిన బ్యానర్లను, ప్లకార్డులను ప్రదర్శించి, ర్యాలీ నిర్వహించారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులతో ప్రిన్సిపాల్ పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు డాక్టర్ ఎం.సుధాకర్, డాక్టర్ జి.రామ్ మోహన్‌బాబు, డాక్టర్ వి.రామకోటేశ్వరరావు, డాక్టర్ ఎస్.రాధిక పర్యవేక్షించారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

ఆదర్శనేత వల్లభనేని సాంబశివరావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - మంగళగిరి, దుగ్గిరాల

సిపిఎం నేత వల్లభనేని సాంబశివరావు సంస్మరణ సభ సోమవారం దుగ్గిరాల మండలం తుమ్మపూడిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్తూపాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఎం జెండాను జిల్లా కార్యదర్శి పాశం రామారావు ఆవిష్కరి ంచారు. సాంబశివ రావు చిత్ర పటానికి మాజీ రాజ్యసభ సభ్యులు, సిపిఎం నేత పి మధు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సంస్మరణ సభలో వక్తలు మాట్లాడారు. జిల్లా, రాష్ట్ర, ప్రజాసంఘాల నాయకులు స్తూపానికి, సాంబశివరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు

సిపిఎం దుగ్గిరాల మండల కార్యదర్శి జెట్టి బాలరాజు అధ్యక్షతన నిర్వహించిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, సిపిఎం నేత పి మధు, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు,రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు సి హెచ్ బాబురావు, వి ఉమామహేశ్వరరావు, ప్రజాశక్తి ఎడిటర్ బి తులసిదాసు, జిల్లా కార్యదర్శి పాశం రామారావు , సిపిఐ ఎం.ఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర నాయకులు లోకం భాస్కర రావుతదితరులు ప్రసంగించారు. వల్లభనేని సాంబశివ రావును కోల్పోవడం ఉద్యమానికి తీరని లోటని తెలిపారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరంకుశ విధానాలకు, బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతుంది కమ్యూనిస్టులేనని, నీతి నిజాయితీగా ప్రజల కోసం పనిచేసిన వల్లభనేని సాంబశివరావు ధన్యజీవిని అన్నారు. దుగ్గిరాల మండలంలో సిపిఎం పార్టీని బలంగా నిర్మించడమే సాంబశివరావుకు నిజమైన నివాళి అని అన్నారు. సాంబశివరావు కమ్యూనిస్టుగా జీవించడమే గాక కుటుంబ సభ్యులందరినీ కమ్యూనిస్టులుగా చేయడం, మంచి పరిణామం అన్నారు. సాంబశివరావు ఆశయాలను లక్ష్యాలను ముందుకు తీసుకు పోవడానికి కృషి చేయాలని కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజలను మత, కులాల వారీగా విడదీసి విభేదాలను సృష్టిస్తుందని విమర్శించారు. ప్రస్తుతం సమాజంలో కమ్యూనిస్టులు అవసరం పెరిగిందని అన్నారు. రైతులు, కార్మికులు, అసంఘటిత రంగ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయడమే సాంబశివరావు ఘనమైన నివాళి అని అన్నారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 50 సంవత్సరాలు సాంబశివరావు రాజకీయ జీవితంలో అనేక ఒడిదుడుకులు వచ్చినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ లోనే ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని అన్నారు. భారత రాజ్యాంగం అంబేద్కర్ రాశారని, ఆ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ బిజెపి పరిపాలన చేస్తుందని విమర్శించారు. మతోన్మాద బీజేపీని ఓడించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. వారిని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె ఉమామహేశ్వరరావు, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శి కె ధనలక్ష్మి, వ్యకాస రాష్ట్ర కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, కృష్ణాజిల్లా కార్యదర్శి ఎన్ నరసింహారావు, బాపట్ల జిల్లా నాయకులు బి అగస్టీన్, సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు, ఎం రవి, వై నేతాజీ, ఎస్ ఎస్ చెంగయ్య, ఐద్వా రాష్ట్ర నాయకురాలు డి శ్రీనివాస్ కుమారి, బి కోటేశ్వరి, రైతు సంఘం నాయకులు జొన్నా శివశంకర్, ఎం శివసాంబిరెడ్డి, సిపిఎం నాయకులు ఆర్ రఘు, జెవి రాఘవులు, బి.శ్రీనువాసరావు, కెవిపిఎస్ నాయకులు జి.నటరాజ్, పిఎన్ఎం రాష్ట్ర కార్యదర్శి అనిల్, కుటుంబ సభ్యులు వి సురేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న పాశం రామరావు

మాట్లాడుతున్న వి. శ్రీనివాసరావు

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

సిహెచ్ బాబురావు

వి.ఉమామహేశ్వరరావు

బి.తులసిదాసు

లోకం భాస్కరరావు

కె.ధనలక్ష్మి

జొన్నా శివశంకర్

కె.ఉమామహేశ్వరరావు

ములకా శివసాంబిరెడ్డి

వల్లభనేని సురేష్

జి.నటరాజు

బి.అగస్టీన్

కాటన్ క్యారీ బ్యాగులు వినియోగించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్లాస్టిక్‌కవర్లు , పాలితిన్ బ్యాగులు వాడకం తగ్గించి, జనపనార, కాటన్‌తో తయారు చేసిన క్యారీ బ్యాగులు వినియోగించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రగతి నారీశక్తి స్వచ్ఛంధ సంస్థ వారు కాటన్ వస్త్రాలతో తయారు చేసిన క్యారీ బ్యాగులను జెసి రాజకుమారి, డిఆర్ఓ కె.చంద్రశేఖరరావుతో కలసి ఆవిష్కరించారు. పర్యావరణ హితాన్ని కోరే ప్రతి ఒక్కరూ పాలిథిన్ బ్యాగుల వినియోగం పూర్తిగా తగ్గించి జనపనార, కాటన్ బట్టలతో తయారు చేసిన బ్యాగులు వాడాలన్నారు. ప్రగతి నారీ శక్తి వారు అందించిన క్యారీ బ్యాగులను జిల్లా అధికారులకు పంపిణీ చేయటం జరిగింది. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎన్ఐఆర్ఎఫ్‌లో విజ్ఞాన్‌కు 75వ ర్యాంకు

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ (ఎంహెచ్ఆర్‌డీ) సోమవారం విడుదల చేసిన ఉన్నతస్థాయి విద్యాసంస్థల ఎన్ఐఆర్ఎఫ్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్) ర్యాంకులలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకు జాతీయస్థాయిలో 75వ ర్యాంకు లభించిందని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. అలాగే ఇంజినీరింగ్ విభాగంలోనూ 85వ ర్యాంకు సాధించినట్లు చెప్పారు. టీచింగ్ లెర్నింగ్ రిసోర్సెస్, రీసెర్చ్ అండ్ ప్రొఫెషనల్ ప్రాక్టీస్, గ్రాడ్యుయేషన్ ఔట్‌కమ్స్, ఔట్‌రీచ్ అండ్ ఇంక్లూజివిటీ, పీఆర్ పర్‌సెప్షన్ కేటగిరీల్లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ పనితీరును కేంద్రం పరిశీలించి 100 పాయింట్ల స్కోర్ ప్రామాణికంగా ఈ ర్యాంకులను కేటాయించిందన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకు లభించడం వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రైవేట్ ఏజెన్సీల నుంచి గ్రాంట్లు అందుతాయన్నారు. ఎన్ఐఆర్ఎఫ్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడానికి కృషి చేసిన ఐక్యూఏసీ టీంను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వైస్ చైర్మన్ లావు శ్రీకష్ణదేవరాయలు, వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ ప్రత్యేకంగా అభినందించారు.

సుకుమార్‌ను అభినందిస్తున్న మధుసూదనరావు, న్యాయవాదులు

బాధ్యతలు స్వీకరించిన ఎపిపి సుకుమార్

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

నెల్లూరు జిల్లా, గూడూరు కోర్టులో సీనియర్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పనిచేస్తూ, గుంటూరు నాల్గవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు బదిలీ అయిన ఎస్ఎస్-ఎస్ సుకుమార్ సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ పాతూరి మధు సూదనరావు, ఎపిపి శౌరి, న్యాయవాదులు సుకుమార్‌కు అభినందనలు తెలిపారు.

జిఎంసి స్పందనకు 28 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ పెద్ది రోజా సోమవారం జిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం 8, ఇంజినీరింగ్ విభాగం 8, ప్రజారోగ్య విభాగం 5, రెవెన్యూ విభాగం 5 , ఉపా సెల్ విభాగం కి సంబధించి 1, అకౌంట్స్ విభాగం సంబంధించి 1 ఫిర్యాదు, మొత్తం 28 ఫిర్యాదులు అందాయని అధికారులు తెలిపారు. ఆయా అర్జీలను సంబంధించి విభాగాల అధికారులకు అందచేసి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కష్ణయ్య, ఎస్.ఈ. భాస్కర్, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, సిఎంఒహెచ్ డాక్టర్ విజయలక్ష్మి, ఎం.హెచ్.ఓ. డాక్టర్ భానుప్రకాష్, మేనేజర్ శివన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'చంద్రబాబు చెప్పుకునేందుకు ఒక్క పథకమూ లేదు'

ప్రజాశక్తి - వినుకొండ

పద్నాలుగేళ్ల రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు నాయుడు చెప్పుకునేందుకు గుర్తుకు వచ్చే పథకం ఒక్కటీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విమర్శించారు. స్థానిక వైసీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇటీవల విడుదల చేసిన మేనిఫెసోపై విమర్శలు చేశారు. రైతు రుణమాఫీ చేస్తా నని హామీ ఇచ్చిన చంద్రబాబు 87 వేల కోట్లు మాఫీ చేయా ల్సి ఉండగా 15 వేల కోట్లతో సరి పెట్టుకొని రైతులను మోసం చేశాడని విమర్శించారు. 6000 ఉద్యోగాలు కూడా ఇవ్వలేని బాబు ఆరు లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. గుండ్లకమ్మ ఇసుక అమ్ముకునే దౌర్భాగ్యం తనకు పట్టలేదని, గుండ్లకమ్మ గుళికలు అమ్ముకున్న చరిత్ర ఆంజనేయులేదనని విమర్శించారు.

అధికారపార్టీ నాయకుల సేవలో పోలీసులు: కాంగ్రెస్

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పోలీస్ శాఖ అధికార పార్టీ నాయకుల సేవలో తరిస్తోందని, వారి అండదండలతో గుట్కా,పేకాట, బ్రాకెట్ , బియ్యం మాఫియా చేసే వారికి సహకరిస్తోందని మాచర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ వై. రామచంద్రా రెడ్డి ఆరోపించారు. సోమవారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలీసులు లా అండ్ ఆర్డర్ సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. మాచర్ల,వెల్దుర్తి మండలాల్లోని పలు గ్రామాల్లో వ్యవసాయ బోర్లలోని వైర్ల కోసం, బైక్ దొంగతనాలు జరుగుతున్నాయని వాటి గురించి ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అన్నారు. వైసిపి నాయకులు అండదండ లతో మామూళ్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి రాత్రిపూట నిఘా పెంచాలని, ప్రజా సమస్యలపై స్పందించాలని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు జివి సత్యనారాయణ, కె.కోటేశ్వరావులు పాల్గొన్నారు

నూతన కార్యనిర్వహణాధికారిగా గోపి

ప్రజాశక్తి-అమరావతి

శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వర ఆలయానికి నూతన కార్యనిర్వణాధికారిగా వేమూరు గోపి సోమవారం పరిపాలన బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికారు. ఆలయాన్ని అందరి సహకారంతో అభివృద్ధి చేస్తానని , భక్తు లకు మెరుగైన సేవలందిస్తానని గోపి చెప్పారు. ఇక్కడ పని చేస్తున్న అధికారి కె.సునీల్‌కుమార్ బదిలీపై తాడేపల్లి వెళ్లారని అన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

పర్యావరణ దినోత్సవంలో మంత్రి అంబటి రాంబాబు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి అన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా మంత్రి అం బటి రాంబాబు సోమవారం మొక్కలు నాటారు. సత్తెనపల్లి మండలంలోని నందిగామలో ఘన వ్యర్ధాల నిర్వహణ కేంద్ర ప్రాంగణంలో ఆయన మొక్కలు నాటారు.ఈ సంద ర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరి రక్షిం చాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని, మొక్కలు నాట డం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైసిపి నేతలు కె.విజయ భాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కె-నగేష్, ఎంపిడిఓ జీవి సత్య నారాయణ, ఐటిసి రిసోర్స్ పర్సన్ సిహెచ్ బొల్లయ్య పాల్గొన్నారు. **నరసరావుపేట:** ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటు పడాలని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ సూచిం చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగాస్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో సంబంధిత పోస్టర్స్ ను, కరపత్రాలను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించడానికి అందరూ కృషి చేయాలని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యల గురించి వివరించారు. అదేవిధంగా రోడ్ సేఫ్టీ-స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ రహిత బ్యాగులను పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ జి శోభారాణి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్స్ ను, బ్యాగులను, వాటర్ బాటిల్స్ ను, భోజనం నిల్వ చేసే ప్లాస్టిక్ క్యారేజీలను నిషేధించాలని సూచించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ప్రాంగ ణంలో మొక్కలు నాటారు.

పిడుగురాళ్ల: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అటవీ శాఖ, పిడుగురాళ్ల రేంజి ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని చెరువు కట్ట వాకింగ్ ట్రాక్ లో లైఫ్ (లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్) కార్యక్రమం ముగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇందులో భాగంగా అటవీ శాఖా ధికారుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సంద ర్భంగా డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బివిఎల్ నాయుడు మాట్లాడుతూ అడవులు ఉంటేనే మానవ మనుగడ సాధ్యమని చెప్పారు. ప్లాస్టిక్ రీసైకి లింగ్, ఇంధన పొదుపు, విద్యుత్ ఆదా, వ్యర్థ పదార్థాల నిర్వ హణ మొదలైన అంశాలపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జైలాబుద్ధిన్ మాట్లాడారు. అనంతరం పిడుగురాళ్ల అటవీ శాఖాధికారి షేక్ జానీ బాషా పట్టణ ప్రజలతో పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకుంటామంటూ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ కె.వెంకటేశ్వర్లు, వైసిపి మండల కన్వీనర్ సిహెచ్ పిచ్చిరెడ్డి, అటవీ శాఖాధికారులు డిఆంఒ మురళి, డిఆర్ఒ రమణయ్య పాల్గొన్నారు. **వినుకొండ:** స్థానిక ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్‌లో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించింది. లోకల్ టూ గ్లోబల్ అనే అంతర్జాతీయ



కర పత్రం ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ తదితరులు

నందిగామలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి అంబటి రాంబాబు

కార్యక్రమం ద్వారా టీడీహెచ్ అనే జర్మనీకి చెందిన అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థతో, మైసూర్ ఆర్‌ఎల్‌హెచ్‌ఎ తోడ్పాటుతో ఈ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా పట్టణంలోని వీధుల్లో పర్యావరణ పరిరక్షణ ప్లేకార్డ్స్ చేతబూని, నినాదాలతో పెద్ద ఎత్తున యువత ర్యాలీ నిర్వహించింది. అనంతరం శివయ్య స్తూపం సెంటర్లో యువత మానవహారంగా ఏర్పడింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కౌన్సిలర్ షేక్ షకీలా, పట్టణ సిఐ సాంబశివ రావు మాట్లాడారు. కార్యక్రమంలో అటవీశాఖ అధికారులు, సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. **పెదకూరపాడు:** పెదకూరపాడులో మొక్కలు నాటే కార్యక్రమం రైల్వే శాఖ ఆధ్వర్యంలో చేపట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న పల్నాడు జిల్లా ఎన్ఆర్జిఎస్ పిడి జోసఫ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద కూడా మొక్కలు పెంచే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఏపీఓ కోటేశ్వరరావు సిబ్బంది పాల్గొన్నారు. **అమరావతి:** స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఎంపిపి మేకల హనుమంతరావు, ఎంపిడిఒ మాధురి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతి సెక్రటరులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

భూ బకాసురుడిలా మారిన ఎమ్మెల్యే : టిడిపి

ప్రజాశక్తి - వినుకొండ

ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికారం అడ్డం పెట్టుకొని ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ భూ బకాసురుడిగా మారాడని పలనాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆరోపించారు. సోమవారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో జీవి ఆంజనేయులు మాట్లాడుతూ వ్యాపారం బెదిరించి బ్లాక్ మెయిల్ చేస్తూ ఎమ్మెల్యే భారీగా ముడుపులు గుంజుతున్నారని ఆరోపించారు. స్థానిక మార్కాపురం రోడ్డులోని జాతీయ రహదారి పక్కనే ఉన్న సుమారు 50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, గతంలో కొందరు వెంచర్ వేస్తే ఎమ్మెల్యే బొల్లా ఆపించి అడుకున్నారని అన్నారు. ఇలాంటి భూ అక్రమంలో వాస్తవాలు రాయరా అంటూ మీడియాపై నాడు విరుచుకుపడ్డ ఎమ్మెల్యే, నేడు అదే భూమిలో అనధికారిక అక్రమ వెంచర్‌కు శంకుస్థాపన చేసి అక్రమాలను వెలుగెత్తి చూపిన పత్రికల పై దూషణలకు పాల్పడడం దుర్మార్గమన్నారు.

ఎమ్మెల్యే భూ ఆక్రమణలపై జిల్లా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిగ్గు తేల్చి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

చిన్నారులకు పలకలు పంపిణీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు లోని ఎనిమిదవ అంగన్వాడి కేంద్రంలో పి పి వన్ విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్సిల్లు ఏసీడిపిఓ సరళ పంపిణీ చేశారు. సోమవారం పి పి టు విద్యార్థులకు సర్టిఫికెట్లను అందించారు. పి పి టు విద్యార్థులు అంగన్వాడి సెంటర్‌ను వదిలేసి ప్రాథమిక పాఠశాలలో చేరనున్నారు. వారిని ప్రోత్సహించడానికి వాటిని అందించినట్లు అంగన్వాడి టీచర్ స్రవంతి తెలిపారు.

డయేరియాపై ఇంటింటికీ అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి-నరసరావుపేట

డయేరియా వ్యాధి గురించి పిల్లల పట్ల తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఐసిడిఎస్ వర్కర్లు వారి పరిధిలో ఇంటింటికి తిరిగి క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డయేరియా నివారణపై అవగాహనకు ప్రచురించిన వాల్ పోస్టర్‌ను వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి ఆవిష్కరించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ వ్యాధికి సంబంధించి నివారణ చర్యలు, చికిత్సలు జిల్లాలోని మారుమూల గ్రామాలకు చేరే విధంగా వైద్య,ఆరోగ్య శాఖ సిబ్బంది కృషి చేయాలన్నారు. డి.ఎం. అండ్ హెచ్ ఓ జి.శోభారాణి మాట్లాడుతూ ఇంటెన్సిఫైడ్ కంట్రోల్ పార్ట్నర్ కార్యక్రమంలో పల్నాడు జిల్లాలో సోమవారం నుండి 17వ తేదీ వరకు 5 ఏళ్ల వయస్సు లోపు పిల్లలకు సంభవించే నీళ్ల విరోచనాలు (డయేరియా) వ్యాధి నుండి రక్షణ కల్పించేందుకు, పిల్లల కుటుంబ సభ్యులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమం అమలు చేస్తున్నట్లు చెప్పారు. డయేరియా సోకకుండా జాగ్రత్తలు వ్యాధి సోకిన పిల్లలకు చికిత్సతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను, జింక్ టాబ్లెట్లను పంపిణీ చేస్తూ వ్యాధి సోకిన పిల్లలకి 14 రోజుల వరకు జింక్ టాబ్లెట్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని సూచించారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

చిన్న పిల్లల్లో వచ్చే డయేరియా లక్షణాలను సకాలంలో గుర్తించి సరైన చికిత్స అందించడం ద్వారా ఐదేళ్ల లోపు శిశు మరణాలను నివారించవచ్చని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వేమవరపు ప్రదీప్ అన్నారు. ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అతిసార వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓఆర్ఎస్ ఏవిధంగా వాడలనే దానిపై అవగాహన కల్పించారు. ఆశా కార్యకర్త తన పరిధిలోని ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ప్రతి ఇంటిలోనూ ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆదేశించారు.

ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌లో తప్పనిసరిగా ఓఆర్ యస్-జింక్ కార్నర్ ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్. పాకెట్స్, జింక్ మాత్రలు అందు బాటులో ఉంచాలని ఆదేశించారు. డయే రియా వ్యాధి రెండు మూడు రోజులకు తగ్గి పోయినా కూడా జింక్ మాత్రలు తప్పని సరిగా 14 రోజులపాటు క్రమం తప్ప కుండా వాడాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న ఇళ్లకు ఆశా కార్య కర్తలు, ఎఎన్ఎంలు వెళ్లినప్పుడు ఆ ఇం ట్లోని తల్లులకు, ఐడిఎస్ఎఫ్ కార్యక్రమంపై అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో సిహెచ్ఒ వి.సీతారావమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి పి.వెంకటరావు, పి.హెచ్.ఎన్. జి.వి.సి.కె. మీనాక్షమ్మ, ఫార్మాసిస్ట్ కె.సత్యనారాయణ పాల్గొన్నారు.



డయేరియా వ్యాధి నివారణ అవగాహన గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్, వైద్య సిబ్బంది

ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిరోధిద్దాం

ప్రజాశక్తి-తెనాలి

అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పుర పాలక సంఘం ఆధ్వ ర్యంలో 'బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్' పేరిట అవగాహన ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ మార్కెట్ కూడలి, మెయిన్‌రోడ్డులో కొనసాగింది. మార్కెట్ కూడలిలో మానవ హారంగా ఏర్పడిన మున్సిపల్ సిబ్బంది, పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాలే పాటి హరిప్రసాద్ మాట్లాడుతూ ప్లాస్టిక్ విని యోగం పర్యావరణానికి హాని కలిగిస్తోందని, ప్లాస్టిక్ విని యోగాన్ని పూర్తిగా నిరోధించాలన్నారు. ఇళ్లు, షాపుల నుంచి వచ్చే వ్యర్థాలను కాలువల్లో పడవేయకుండా, చెత్త సేకరణ ఆటోలకు అందించాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ ఎం. గోపాల రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ర్యాలీ సందర్భంగా 'మేరీ లైఫ్- మేరీ స్వచ్ఛ షహర్' నినాదంతో 100 మంది పారిశుధ్య కార్మికులు కాలువలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జి.సాయి హరే రామ్, శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్ర రావు, మెప్మా సిఎంఎంవో మాధవరావు, శానిటరి సెక్రటరీలు. నగర దీపికలు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి, ఫారెస్టు ఎకో పార్క్ ముఖద్వారం వద్ద 'ప్లాస్టిక్ కాలుష్యరహిత ప్రపంచం పట్ల నిబద్ధత, రాబోయే తరాలకు భద్రతపై' ప్రత్యేక కార్య క్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ స్వచ్ఛాంధ్ర సలహాదారు డాక్టర్ జె.జయ ప్రకాష్ సాయి ముఖ్యఅతిథిగా హాజరు కాగా, అతిథులుగా మంగళగిరి తహసీల్దార్ జీవీ రామప్రసాద్, రోటరీ డిస్ట్రిక్ట్ ట్రైనర్ పి.డి.జి. అన్నెరత్నప్రభాకర్ పాల్గొన్నారు. ముఖ్యఅతిథి డాక్టర్ జయప్రకాష్ సాయి మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణకు తొలుత మనలోనే మార్పురావాలని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రతకు అందరూ కృషి చేయాల్సిన అవ సరం ఉందన్నారు. పిల్లలకు పాఠశాల స్థాయిలో పర్యా వరణ, పరిశుభ్రత అంశాలపై అవగాహన కల్పించాలని

విశదలలో మొక్కలు నాటుతున్న ఎఫ్ఎంసి సిబ్బంది

సూచించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ వారు క్లాత్ బ్యాగులను అంద జేశారు. అలాగే, అటవీశాఖ డిప్యూటీ రేంజర్ పి.గిరిబాబు తన సొంత ఖర్చుతో ఎకోపార్కులోని సిబ్బందికి తాగు నీటి బాటిళ్లను పంపిణీ చేయించారు.ఈసందర్భంగా పర్యా

ర్యాలీలో పాల్గొన్న తెనాలి మున్సిపల్ సిబ్బంది, నగరదీపికలు, ఆర్పీలు

వరణ హిత జీవనశైలిని అలవర్చుకునేలా.. 'నేను అను నిత్యం నా కుటుంబాన్ని, స్నేహితులను మరియు ఇత రులను పర్యావరణ అనుకూల అలవాట్లు అలవర్చుకునే దిశగా ప్రేరేపిస్తానని, దానిక కట్టుబడి ఉంటానని ప్రతిజ్ఞ చేస్తున్నాను.' అని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ త్రిపురు మల్లు సతీష్ బాబు, యాక్టివ్ సెక్రటరీ అందె మురళి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని విసి విశదలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ప్రముఖ పురుగు మం దుల తయారీ సంస్థ ఎఫ్ఎంసి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలంటూ గ్రామస్తులకు అవగాహన కల్పిం చారు. అనంతరం గ్రామంలో పలు ప్రాంతాల్లో మొక్కలను స్వచ్ఛందంగా నాటారు. కార్యక్రమంలో ఏరియా మార్కె టింగ్ మేనేజర్ బి. శ్రీకర్, కొండ ఏరియా సేల్స్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రచార జాత కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సిఐటియు నాయకులు

8న మంగళగిరికి రాష్ట్ర ప్రచార జాత

ప్రజాశక్తి - మంగళగిరి

మున్సిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రచార జాత ఈ నెల 8వ తేదీన మంగళగిరి రానుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్ చెంగయ్య తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మం గళగిరి సిఐటియు కార్యాలయంలో మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ విస్తృత సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో రాష్ట్ర ప్రచార జాతకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్క రించారు. సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎం రవి, యూనియన్ నాయకులు ఆర్.వేణు, టి.బాబు, మంగయ్య, కె.అంజనేయులు, ఎస్.శాంతి తదితరులు పాల్గొన్నారు.

విజేతలతో గ్రంథాలయాధికారి రమాదేవి, తదితరులు

పర్యావరణ పరిరక్షణపై వక్తృత్వ పోటీలు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక నెహ్రూ రోడ్డులోని శాఖా గ్రంథాలయంలో నిర్వ హిస్తున్న వేసవి శిక్షణా శిబిరంలో సోమవారం ప్రపంచ పర్యారవణ దినోత్సవం నిర్వహించారు. గ్రంథాలయాధికారి కె.రమాదేవి అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు 'పర్యావరణం- పరిరక్షణ' అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర సభ్యులు అహ్మద్ హుస్సేన్, పల్నాడు జిల్లా కార్యదర్శి ఫిరోజ్, ప్రధా నోపాధ్యాయులు ఆర్.శివనాగేశ్వరరావు, బొల్లిముంత కృష్ణలు పర్యా వరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ వంతుగా కుటుంబ సభ్యుల్లో అవగాహన పెంపొం దించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

అతిసారను నిర్లక్ష్యం చేయొద్దు

ప్రజాశక్తి-దుగ్గిరాల

అతిసార వ్యాధిని నిర్లక్ష్యం చేయొద్దని, సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వెంటనే సంప్ర దించి, చికిత్స పొందాలని స్థానిక పిహెచ్‌సి డాక్టర్ షేక్ అబ్దుల్ రహమాన్ అన్నారు. ఈ నెల 5వ తేదీ నుండి 17 వరకు ప్రభుత్వం అతిసార నియంత్రణ పక్షోత్సవా లను నిర్వహిసోంది. ఇందులో భాగంగా స్థానిక పిహెచ్ సిలో సోమవారం ఓఆర్ఎస్ ప్యాకెట్లను, జింక్ టాబ్లె ట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రెహ మాన్ మాట్లాడుతూ అతిసార నివారణకు పరిశుభ్రత చాలా అవసరమని, ముఖ్యంగా చిన్నపిల్లల పట్ల వారి తల్లులు చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలలో ఓఆర్ఎస్ తయారీ విధా నంపై కూడా అవగాహన కల్పించారు. విరోచనాలు ఎక్కువైతే ఓఆర్ఎస్ ద్రావణంతోపాటు 14 రోజులపాటు జింక్ టాబ్లెట్లు ఇవ్వాలని, ప్రతి పిహెచ్‌సిలో,సబ్ సెంటర్లలో ఓఆర్ఎస్ జింక్ టాబ్లెట్లు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.

ప్రజాశక్తి -మేడికొండూరు

మండలంలోని మందపాడు ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం పరిధిలోని సిరిపురంలో అతిసార నియంత్రణపై అవగాహన కార్యక్రమం జరిగింది.



దుగ్గిరాలలో..

అంగన్వాడీ కేంద్రాల్లోని 0-5 సంవత్సరాల పిల్లలకు అతిసార నియంత్రణపై అవగాహన లో భాగంగా, ఇంటిదగ్గరకు వెళ్లి ఓఆర్ఎస్ ద్రావణం, జింక్ టాబ్లెట్లు ప్రాధాన్యత గురించి వివరించారు కార్యక్రమంలో డాక్టర్ ఎన్. శ్రీధర్‌చంద్,మంగపాడు వైద్యాధికారిణి డాక్టర్ పద్మలత, విలేజ్ క్లినిక్, సచివాలయ, అంగన్వాడీ, పి హెచ్ సి సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

మందపాడులో..

సంక్షేమం ముసుగులో పేదలపై భారం : టిడిపి

ప్రజాశక్తి-తెనాలి

సంక్షేమం ముసుగులో పేదలపై భారం మోపుతున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గత నాలుగేళ్లుగా అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకు టిడిపి చేపట్టిన జన జాగృతి యాత్ర సోమవారం రూరల్ గ్రామం కొలకలూరు లో ప్రారంభమైంది. ఇంటింటికి తిరిగిన ఆలపాటి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అర్హులై కూడా సంక్షేమ పథకాలు పొందేందుకు అర్హులై కూడా దక్కడం లేదని ప్రజలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పేదలకు ఈ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని, పన్నుల భారం మోపి వారి పరిస్థితి మరింత దిగజార్చుతోందని అన్నారు. ప్రభుత్వం

కొలకలూరులో నిర్వహించిన జనజాగృతి యాత్రలో ప్రచారం చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్

చెప్పే కల్లబొల్లి కబుర్లను ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాజేంద్రప్రసాద్ వెంట టిడిపి నాయకులు కోటేశ్వరి, కె.శ్రీను, ఎస్ కిరణ్ ఉన్నారు.

కృష్ణాయపాలెం లే అవుట్‌లో పట్టాల పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి

ఉండవల్లి 1, 2 సచివాలయాల పరిధిలోని లబ్ధిదారులకు కృష్ణాయపాలెం లే అవుట్‌లో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి సోమవారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారి సొంతింటి కల నెరవేరు తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. రాజధాని ప్రాంతంలో 57 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తుంటే, మాజీ సిఎం చంద్రబాబు 'అన్యాయం, అక్రమం' అని గోల చేయడం సబబు కాదన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు బుర్రముక్కు భాస్కరరెడ్డి, పిచ్చిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

చైల్డ్ హోమ్‌లో పిల్లలకు భోజనాలు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం బ్రాహ్మణకోడూరులోని చైల్డ్ హోమ్ లోని పిల్లలకు భోజనం పెట్టి, బటర్‌మిల్క్ ప్యాకెట్లు అందజేశారు. పొన్నూ రుకు చెందిన తోట గోపీనాథ్ సహాయ సహకారాలతో వీటిని అందజేశారు. పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్, కార్యదర్శి గుడివాడ పవన్, చిల్లా అనిల్ , పొన్నగంటి గోపి, వేంపాటి అఖిల్ సాయి ,చైల్డ్ హోమ్ సభ్యులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య నివారణపై శిక్షణ

ప్రజాశక్తి - తాడికొండ

ప్లాస్టిక్ కాలుష్య నివారణపై ఒక రోజు శిక్షణా కార్య క్రమాన్ని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, సామాజిక విజ్ఞాన కళాశాలలో సోమ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధనాసిబ్బంది. డాక్టర్ వి. ప్రధాన, ఎమ్. శిరీష పాల్గొన్నారు. దత్తత గ్రామమైన వెని గండ్లలోని అంగన్వాడీ కేంద్రంలో మహిళలు, అంగన్వాడీ టీచ ర్లకు ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణంలో కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించారు. దానికి ప్రత్యామ్నాయంగా కాగితాలు, వస్త్రాలను ఉపయోగించి పునర్వినియోగ సంచులు తయారు చేసుకోవచ్చని చెప్పారు. ఇందులో భాగంగా పేపర్ బ్యాగ్ తయారీ విధానంలో మహిళలకు శిక్షణ ఇచ్చారు. సామాజిక విజ్ఞాన కళాశాల నుండి విచ్చేసిన బోధనా సిబ్బంది,జాతీయ సేవా పథకం అధికారులు డాక్టర్ కె.ధనకీ, డాక్టర్ జి.నిర్మల, కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. శిక్షణా కార్యక్రమానికి విచ్చేసిన మహిళలకు గ్లోబల్ వార్మింగ్ అంశంపై చర్చా గోష్ఠి నిర్వహించారు. మహిళలకు చేతి సంచు లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా సామాజిక కళాశాల విద్యార్థులకు పర్యా వరణ పరిరక్షిత సంచులు (ఎకో ఫ్రెండ్లీ బ్యాగ్స్), జి.20 దేశాలు ప్రపంచ పురోభివృద్ధికి మహి ళలతో నడుపుతున్న వ్యవస్థాపకత సాధికారతపై 'పోస్టర్ తయారీ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ సానాల్లో నిలిచిన విద్యార్థులకు. సామాజిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎమ్. చైతన్య సర్టిఫికెట్స్, బహుమతులను అంద జేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ చిల్కిన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ జిల్లా అధికారిగా రవికాంత్

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆర్టీసీ జిల్లా అధికారిగా ఎం రవికాంత్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులో డిప్యూటీ సిటిఎంగా పనిచేస్తూ బదిలీపై రవికాంత్ గుంటూరు వచ్చారు ఇప్పటివరకు గుంటూరులో పనిచేసిన జిల్లా అధికారి విజయా గీత విజయవాడ కేంద్ర కార్యాలయానికి బదిలీ అయ్యారు.

ఉపాధ్యాయులకు వెబ్ ఆప్షన్లు నమోదు చేస్తున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ కార్యాలయంలో వెబ్ ఆప్షన్ల నమోదు కేంద్రం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక బ్రాడీపేట 2/6లోని యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి, వెబ్ ఆప్షన్ల నమోదు కేంద్రాన్ని ప్రారంభించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుల ఆప్షన్లు నమోదు చేశారు. 8వ తేదీ వరకూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 9 గంటల వరకు నమోదు కేంద్రం ఉపాధ్యాయులకు అందుబాటులో ఉంటుందని వారు చెప్పారు. అలాగే అన్ని రకాల ఖాళీలు, సీనియారిటీ జాబితాలు, ఇతర సమాచారం అందుబాటులో ఉందన్నారు. కావున ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షుడు జి.వెంకటేశ్వర్లు, షకీలాబేగం, జి.వెంకటేశ్వరరావు, టి.ఆంజనేయులు, ఎం.గురుబ్రహ్మం, కె.ప్రేమ్‌కుమార్, సీనియర్ నాయకులు కె.విజయభాస్కర్, ఉపాధ్యాయులు రాంబాబు, శ్రీరాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్లు, బదిలీల ప్రక్రియ అస్తవ్యస్తం : యుటిఎఫ్

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల విషయంలో అధికారులు ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఇష్టారాజ్యాంగా వ్యవహరించారని యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.ప్రేమ్‌కుమార్, జి.విజయసారధి ఒక ప్రకటనలో అన్నారు. ప్రభుత్వం బదిలీల జీఒ 47 ఇచ్చి, దానికి తూచా తప్పకుండా పాటించమని ఆదేశించినా క్షేత్ర స్థాయిలో డిఇఒ ప్రమోషన్ సీనియారిటీ లిస్టులలో అర్హత లేని వారిని, ప్రమోషన్ వద్దు అని నాట్ విల్లింగ్ ఇచ్చిన వారిని చేర్చి, తప్పుల తడక లిస్టులను కమిషనర్‌కు పంపించారని, ఇప్పుడు మాకేమి తెలియదని డిఇఒ చెప్పటం సరైన పద్ధతి కాదని అన్నారు. అచ్చంపేట మండలానికి చెందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుడికి బి.ఇడి అర్హత లేకున్నా స్కూల్ అసిస్టెంట్(సోషల్) ప్రమోషన్ కల్పించారన్నారు. ఆపై ఎస్‌జిటి ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టు నుంచి పేరు తొలగించారన్నారు. సదరు ఉపాధ్యాయుడు అర్హత లేని నాకు ప్రమోషన్ వద్దని మొత్తుకున్నా న్యాయం జరగలేదన్నారు. అలాగే తాడికొండకు చెందిన ఎస్‌జిటి ఉపాధ్యాయురాలికి బి.ఇడిలో సోషల్ లేకపోయినా, స్కూల్ అసిస్టెంట్ సోషల్ ప్రమోషన్ ఇచ్చారన్నారు. 8 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ఆమె కంపల్సరీ బదిలీల్లో ఉంటే ఆమె పేరును బదిలీల జాబితా నుంచి తీసివేశారన్నారు. ప్రమోషన్లకు అనేక మంది నాట్ విల్లింగ్ ఇచ్చారని, సర్వీసు రిజిస్టర్‌లో సైతం ఎంట్రీ వేశారని, అలాంటి వారిని ప్రమోషన్ జాబితాలో ఉంచి, ఎస్‌జిటి బదిలీల లిస్టు నుంచి తొలగించారన్నారు. వీరంతా డిఇఒ కార్యాలయం చుట్టూ తిరుగుతూ న్యాయం కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. వీరి సమస్యపై తమ చేతుల్లో ఏమీ లేదని, సిఎస్‌ఇకి పంపించామని చెప్పటం సరికాదన్నారు. ఒక ప్రాతిపదిక లేకుండా ఖాళీలను బ్లాక్ చేయటం పాఠశాలలకు తీరని నష్టమని, ప్రాథమికోన్నత పాఠశాలలో తెలుగు, హిందీ ఖాళీలను రెండూ బ్లాక్ చేయటం సరికాదన్నారు. ఎక్కువ రోలు నుండి సంఖ్య అవరోహణ క్రమం పాటిస్తూ, ఉన్నత పాఠశాలల్లో ఖాళీలు ఉంచి, పిల్లలు తక్కువ సంఖ్య ఉన్న పాఠశాలల్లో ఖాళీలు బ్లాక్ చేయటం పరిపాటి అని, కానీ అందుకు విరుద్ధంగా డిఇఒ కార్యాలయ సిబ్బంది వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇంగ్లీషు స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి లిస్టు 1 రోజు ముందు పెట్టి, వారి సర్టిఫికెట్లలో అర్హతలు పరిశీలించకుండా, వారి విల్లింగ్, నాట్ విల్లింగ్‌తో పనిలేకుండా బలవంతంగా ప్రమోషన్ జాబితాలో చేర్చి, ఆ మహిళ ఉపాధ్యాయులను ఎస్‌జిటి లిస్టులో తొలగించారని, వారి అభ్యర్థన పరిశీలించమని కోరినా అధికారులు, సిబ్బంది పట్టించుకోవట్లేదన్నారు. బదిలీలకు దరఖాస్తు చేసిన వారి పేర్లు కనిపించట్లేదని, దానిపైనా సమాధానం లేదని, రోస్టర్ పాయింట్లలో అసంబద్ధత తెలియచేసినా, నిర్లక్ష్యంగా వ్యవహరించి, సరిచేయలేదన్నారు. రి అపార్షన్‌కు గురైన వారికి పాత స్టేషన్ పాయింట్లు కేటాయింపు ఒక్కో ఎంఇఒ ఒక్కొక్క విధంగా చేశారన్నారు. గతంలో జరిగిన బదిలీల జాబితా దగ్గర పెట్టుకొని కొంత మంది ఎంఇఒలు కరెక్టుగా కేటాయించారని, ఉపాధ్యాయులు ఈ విషయం రాతపూర్వకంగా తెలియజేసినా డిఇఒ పట్టించుకోవట్లేదని నాయకులు విమర్శించారు. మండుటెండలో ఉపాధ్యాయులు ఆఫీసుల్లో పడిగాపులు కాస్తున్నా అధికారులు స్పందించట్లేదన్నారు. ఆఫీసుతో సంబంధం లేని కొంత మంది నిత్యం డిఇఒ కార్యాలయంలో ఉంటూ, సంస్థాగత అంశాల్లో వారి మితిమీరిన జోక్యం వల్ల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కావట్లేదని, ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. పాఠశాల విద్య కమిషనర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.

వర్మీ కంపోస్టు వినియోగించండి

రైతులకు పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ సూచన

జొన్నలగడ్డలో 'పల్నాడు వర్మీ- రైతులకు బలిమి' కేంద్రానికి పరిశీలన

కంపోస్టు ఎరువుల నాణ్యత పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి - నరసరావుపేట

పల్నాడు జిల్లా రైతులు వర్మీ కంపోస్టు ఎరువులు ఉపయోగించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ తెలిపారు. సోమవారం మండలంలోని జొన్నలగడ్డ గ్రామంలోని పల్నాడు వర్మీ - రైతుకు బలిమి కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్యాకింగ్ చేసిన వర్మీ కంపోస్టును ప్రదర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలోని 526 గ్రామ పంచాయతీ పరిధిలో చెత్త నుంచి సంపద తయారి కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, వీటిలో 336 కేంద్రాల్లో వర్మీ కంపోస్టు ఎరువులను తయారీ చేస్తున్నారని చెప్పారు. వర్మీ కంపోస్టును 1, 2, 3, 4, 5, 10 కేజీలతో విక్రయిస్తున్నారని, కేజీ రూ.10 నుండి అందజేస్తున్నందున రైతులు ఈ ఎరువులను వ్యవసాయానికి ఉపయోగించాలన్నారు. వర్మీ కంపోస్టు ఎరువుల విక్రయాల ద్వారా పంచాయతీలకు అధిక ఆదాయం సమకూరుతుందని, చెత్త సంపద కేంద్రాల్లో పనిచేస్తున్న క్లాప్ మిత్రాలకు వేతనాల సక్రమంగా ఇచ్చేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. గత ఆది వారం బాపట్ల జిల్లా ఈ.టి.సీ ట్రైనింగ్ కేంద్రంలో 13 జిల్లాల జిల్లా పంచాయతీ అధికారులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో పల్నాడు జిల్లా నుండి జొన్నలగడ్డ గ్రామ పంచాయతీ ద్వారా చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో తయారు చేసిన వర్మీ కంపోస్టు ఎరువుల ప్యాకెట్లను ప్రదర్శన ఉంచారు. ఈ స్టాల్‌ను సందర్శించిన అధికారులు పల్నాడు జిల్లా కలెక్టర్ విభిన్న ఆలోచనను అభినందించారని, ఆ స్ఫూర్తితో అన్నీ జిల్లాల్లో ఈ తరహా కార్యకలాపాలు చేపట్టాలని ఆయా శాఖల జిల్లా, మండల, గ్రామ పంచాయతీ, స్వయం సహాయక సంఘాలు వారికి సూచించినట్లు పల్నాడు జిల్లా అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు 46,787 కేజీల వర్మీ కంపోస్టును జిల్లాలో తయారు చేసినట్లు సంబంధిత శాఖ అధికారులు తెలిపారు. జిల్లాలో ఆయా పంచాయతీలకు ఇప్పటి వరకు రూ.5,63,288/- ఆదాయం వచ్చాయని పేర్కొన్నారు.

ప్యాకింగ్ చెందిన కంపోస్టు ఎరువు చూపుతున్న జిల్లా కలెక్టర్

స్పందనకు అధికారులంతా హాజరు కావాలి

గుంటూరు జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమానికి అధికారులు అందరూ తప్పక హాజరై ప్రజల నుండి అందిన అర్జీలను స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జెసి రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లలితా, ఎం. వెంకట శివరామిరెడ్డి, జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి 162 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముందస్తు అనుమతి లేకుండా గైర్హాజరైతే తప్పక చర్యలుంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో జెడ్పీ సిఇఒ మోహనరావు, డీఆర్డీఏ, డ్వామా పీడీలు హరిహరనాథ్, యుగంధర్‌కుమార్, ఎస్సీ వెల్ఫేర్ డిడి మధుసూదనరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ఉపాధ్యాయుల సమస్యలపై ఫ్యాప్టో వినతి

ఉపాధ్యాయుల సమస్యలపై ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) నాయకులు సోమ వారం స్పందనలో అర్జీ అందచేశారు. ఈ కారక్రమంలో ఫ్యాప్టో రాష్ట్ర చైర్మన్ ఎన్.వెంకటేశ్వర్లు, సెక్రెటరీ జనరల్ సిహెచ్.మంజుల పాల్గొన్నారు. పాఠశాల విద్య ప్రిన్సిపాల్ సెక్రెటరీ ఉపాధ్యాయుల పట్ల అనుసరిస్తున్న వైఖరిని నిరోధించాలని, పాఠశాల వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జిఒ 117ను రద్దు చేయాలని, బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని, పదోన్నతులను రెగ్యులర్ ప్రాతిపదికన ఇవ్వాలని, సిపిఎస్ రద్దుచేయాలని, పిఆర్‌సి, ఇతర బకాయిలు వెంటనే విడుదల చేయాలని, చట్టబద్ధమైన 12వ పిఆర్‌సిని వెంటనే నియమించాలని, కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు 11వ పిఆర్‌సికి అనుగుణంగా పెంచాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రం కలెక్టర్‌కు అందజేశారు. క్యార్యక్రమంలో జిల్లా చైర్మన్ యం.కళాధర్, నాయకులు బసవలింగారావు, జి.మోహనరావు, బి.ఆదిలక్ష్మి, సిహెచ్.నరసింహారావు, ఎండి ఖాలిద్, బి.ప్రసాద్ పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలు నిలువరించాలి

నగరంలో అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే అప్రకటిత విద్యుత్ కోతల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని టిడిపి తూర్పు నియోజకవర్గం ఇన్‌ఛార్జి నసీర్ అహ్మద్ స్పందనలో అర్జీ అందచేశారు. ముఖ్యంగా పాతగుంటూరు, లాలాపేట డి3, డి4, డి5 ప్రాంతాల్లో గత 15 రోజులుగా అప్రకటిత విద్యుత్ కోతలు, లో వోల్టేజి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వేసవి కాలం, ఎండ తీవ్రత నడుమ విద్యుత్ సరఫరా లేక పిల్లలు, వృద్ధులు, వ్యాపారులు నానా అగచాట్లు పడుతున్నారని చెప్పారు. విద్యుత్ అధికారుల్ని ఈ సమస్యపై ప్రశ్నించగా తమకు మౌలిక వసతులు లేవని, సిబ్బంద కొరత ఉందని పొంతన లేని సమాధానాలు చెబుతున్నారన్నారు. కావున జిల్లా అధికారులు స్పందించి విద్యుత్ కోతలు నిలువరించాలని కోరారు.

కారుణ్య మరణానికి అనుమతివ్వండి

కమిషనర్‌ను వందసార్లు కలిశా - కె హరికిషన్, వ్యాపారి, గుంటూరు

హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ నుంచి ఈ-ఆటోలు కొనుగోలుకు సంబంధించి రావాల్సిన పేమెంట్ ఇప్పించాలని, లేని ఎడల కారుణ్య మరణానికి అనుమతి ఇవ్వాలని స్థానిక అరండల్‌పేటకు చెందిన వ్యాపారి కలెక్టర్‌కు స్పందనలో అర్జీ అందచేశారు. హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు అనుసంధానమైన రైతు సంఘాలకు (ఎఫ్‌పిఒలకు) 2020, 2021 సంవత్సరాల్లో ఎలక్ట్రికల్ ఆటోలు మూడు బిల్లులుగా సరఫరా చేశానని, అయితే మొదటి రెండు బిల్లులకు హార్టికల్చర్ కమిషనర్ ద్వారా పేమెంట్ చేశారని, 3వ బిల్లు లక్ష్మీ నరసింహా ఎఫ్‌పిఒ, కోరుకొండ వారు, 6 ఈ-ఆటోలకు సంబంధించి రూ.10.95 లక్షలు రెండు ఏళ్లుగా ఇవ్వట్లేదన్నారు. కమిషనర్‌ను స్వయంగా వందసార్లుకుపైగా కలిశానని, పేమెంట్ ఇవ్వకుండా చిత్ర, విచిత్రమైన కారణాలు చెబుతున్నారన్నారు. రెండు సార్లు నాకు కరోనా వచ్చిందని, పార్టనర్లు కూడా వెళ్లిపోవటంతో ఆర్థికంగా రోజు గడవని పరిస్థితి నెలకొన్నదని చెప్పారు. కావున తనకు రావాల్సిన బిల్లులను ఇప్పించాలని, లేని ఎడల కారుణ్య మరణానికైనా అనుమతి ఇవ్వాలని కోరారు.